క్లుప్తంగా

ఎన్నిక



రేగొండ: గండ్ర యువ సేన నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా గోరికొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన నిమ్మల శంకర్‌ను నియోజకవర్గ అధ్యక్షుడు కరాటే శ్రీనివాస్‌ను శుక్రవారం నియమించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. రానున్న ఎన్నికల్లో గండ్ర గెలుపే లక్ష్యంగా పని చేయనున్నట్లు తెలిపారు. తనకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, నియోజకవర్గ అధ్యక్షుడు కరాటే శ్రీనులకు కృతజ్ఞతలు తెలిపారు.

నియామకం



కాటారం: బీఆర్ఎస్ మండల యూత్ ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన గుండ్లపల్లి అశోక్‌ను, కాటారం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కొండపర్తి రమేశ్(రవి)ని నియమించారు. ఇద్దరికి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేశ్ శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నియామకపత్రాలు అందజేశారు. పెద్దపల్లి జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్ట మధు ఆదేశాల మేరకు నూతన నియామకాలు చేపట్టినట్లు జక్కు శ్రీహర్షిణిరాకేశ్ తెలిపారు. తమ నియామకానికి కృషి చేసిన పుట్ట మధు, జక్కు శ్రీహర్షిణి, యూత్ రాష్ట్ర నాయకుడు జక్కు రాకేశ్, మండల నాయకులకు అశోక్, రమేశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



మల్హర్: మండలంలోని కొయ్యూరు పెట్రోల్ బంకు సమీపంలో కొయ్యూరు పోలీసులు ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా కాటారం–మంథని వైపు వెళ్తున్న వాహనాలను ఎస్సై వడ్లకొండ నరేష్ ఆపి క్షుణ్ణంగా పరిశీలించారు. వాహన పత్రాలను పరిశీలించారు. అనుమానితులను విచారించి వదిలేశారు. నంబర్ ప్లేట్ లేని 21 వాహనాలు సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. వాహనాలకు తప్పనిసరిగా నంబర్ ప్లేట్‌లను ధరించాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



కన్నాయిగూడెం: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని వైద్యుడు అభినవ్ అన్నారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం టీబీ రోగులకు అందిస్తున్న న్యూట్రిషన్ కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అభినవ్ మాట్లాడుతూ.. రోగులు సరైన వైద్యంతో పాటు, పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఓంప్రకాశ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్లపై చెత్తవేస్తే చర్యలు



పరకాల: రహదారులు, కాలనీలు, కూడళ్ల వద్ద చెత్తా, చెదారం వేసేవారిపై చర్య తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ శేషాంజన్‌స్వామి, 13వ వార్డు కౌన్సిలర్ శనిగరపు రజని హెచ్చరించారు. పట్టణంలోని 13వ వార్డులోని వడ్లవాడ, బ్రాహ్మణవాడ, హరితనగర్‌కు వెళ్లే కూడలి వద్ద నిత్యం చెత్త, చెదారం వేస్తు కొందరు డంపింగ్ యార్డుగా మార్చడంపై కాలనివాసులు కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె తక్షణమే చెత్తతరలింపు చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరడంతో డోజర్‌తో చెత్తా, చెదారాన్ని తొలగించారు.

బీఆర్ఎస్ పథకాలతో ప్రజలకు మేలు



పలిమెల: మేనిఫెస్టో ప్రతులను గ్రామస్తులకు పంపిణీ చేస్తున్న నాయకులు

పలిమెల: బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో ఉన్న పథకాలతో ప్రజలకు మరింత మేలు జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి అన్నారు. శుక్రవారం మండలంలోని మోదేడు గ్రామంలో పార్టీ మండల ప్రచార కమిటీ చైర్మన్ మట్టి సత్యం ఆధ్వర్యంలో పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో ప్రతులను అందజేసి, పథకాల ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ముందుగా గ్రామంలోని అంజనేయ స్వామి సన్నిధిలో మేనిఫెస్టో ప్రతులకు పూజలు నిర్వహించారు. అనంతరం తిరుపతి మాట్లాడుతూ.. మేనిఫెస్టోలోని ప్రతి అంశాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో పుట్ట మధు నాయకత్వంలో గెలిచేది బీఆర్ఎస్ పార్టీయేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జవ్వాజి పుష్పలత, చిడెం నాగయ్య, అలం సత్యం, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కుమ్మరి పోచమల్లు, గుమ్మడి శంకర్, సప్పిడి మాంతయ్య, యూత్ నాయకులు మడే సత్యనారాయణ, కమ్మల రంజిత్, నీలం రాకేష్, కుమ్మరి వెంకటేష్, ఎర్ని సుధాకర్, చెన్నూరి సురేష్, కిష్టస్వామి, సురేష్, అగ్గు శ్రీను, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

మహాముత్తారం: బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను మహాముత్తారం, యామన్‌పల్లి గ్రామాల్లోని ప్రజలకు వివరిస్తూ నాయకులు పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు, మాజీ జెడ్పీటీసీ మండల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ మెండ వెంకటస్వామి, సింగిల్‌విండో చైర్మన్ శాంతకుమార్, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



మల్హర్‌లో..

మల్హర్: ఇటీవల సీఎం కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టోతో బీఆర్ఎస్ నాయకులు మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడం, బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సూర్యప్రకాశ్‌రావు, మండల యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్, మండల మాజీ అధ్యక్షుడు తాజోద్దీన్, మహిళ మండల అధ్యక్షురాలు పంతకాని చంద్రకళ, మండల నాయకులు కోట రవి, వాల యాదగిరిరావు, సర్పంచ్‌లు, కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

వంతెనపై రవాణా పునరుద్ధరణ



రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులు

టేకుమట్ల: రాఘవరెడ్డిపేట–టేకుమట్ల మధ్య గల చలివాగు వంతెన గతంలో కురిసిన భారీ వర్షాల వరదలకు కూలిపోవడంతో మండల కేంద్రానికి వాగు అవతలి గ్రామాలకు రవాణా పూర్తిగా స్తంభించింది. దీంతో ఆ గ్రామాల ప్రజలు మొగుళ్లపల్లి మండల కేంద్రం నుంచి చిట్యాల మీదుగా టేకుమట్ల మండల కేంద్రానికి సుమారు 20కిలో మీటర్ల దూరం అదనంగా ప్రయాణించాల్సి వచ్చింది. ప్రయాణ భారంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలువురు మండల ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిని కలిసి రవాణా సౌకర్యార్థం తాత్కాలిక వంతెన నిర్మాణం చేపట్టాలని కోరగా కలెక్టర్ చొరవతో సింగరేణి నిధులతో తాత్కాలిక వంతెనను నిర్మించారు. దీంతో శుక్రవారం నుంచి రాకపోకలు కొనసాగుతున్నాయి. దసరా పండగ సీజన్‌లో మండల కేంద్రానికి వందలాది మంది ప్రజలు నిత్యావసర సరుకుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చేందుకు వీలుగా వంతెన పనులు పూర్తి చేసి, రవాణా సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావడంతో మండల ప్రజలు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

గుడుంబా తయారు చేస్తే చర్యలు



పట్టుకున్న బెల్లం పానకంతో అధికారులు

కాటారం: గుడుంబా తయారీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై అభినవ్ హెచ్చరించారు. మండలంలోని గంట్లకుంటలో శుక్రవారం గుడుంబా తయారు చేస్తున్న స్థావరాలపై సివిల్, ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఇళ్లు, పరిసర ప్రాంతాల్లో నిల్వ చేసిన సుమారు 650 లీటర్ల బెల్లం పానకాన్ని పారబోశారు. అనంతరం గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గుడుంబా తయారీ, విక్రయాలు చట్టరీత్యా నేరం అన్నారు. గ్రామంలో గుడుంబా, గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో ఎలాంటి అసాంఘీక కార్యక్రమాలకు చోటివ్వొద్దని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజల సహకారం ఉండాలని అన్నారు. అనంతరం ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఆర్టీసీ బస్సులతో పాటు పలు వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అభినవ్‌తో పాటు ట్రైనీ ఎస్సై ప్రసాద్, ఎక్సైజ్ ఎస్సై గంగాధర్, సీఆర్పీఎఫ్, సివిల్, ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

అమ్మవారి మండపాల వద్ద అన్నదానం



భూపాలపల్లి రూరల్: అన్నదానం చేస్తున్న రమేష్



అన్నదానంలో పాల్గొన్న భక్తులు

భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీలోని దుర్గాదేవి మండపం జిల్లా గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారంమహాన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుర్గాదేవి ఆశీస్సులతో జిల్లా వాసులు సుఖసంతోషాలతో ఆర్థిక, అభివృద్ధి సాధించాలన్నారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి భారీ మెజారిటీతో గెలువాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మడికొండ రాకేష్, అజ్మీరా అనిల్, అరుణ్, బీఆర్ఎస్ అర్బన్ యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు గౌడ్, నాయకులు దేవర ముత్తు, శ్రీకాంత్ పటేల్, రాకేష్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం..

చిట్యాల: మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి(సీ) గ్రామంలో అభయాంజనేయ స్వామి దేవాలయంలో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా భక్తులు ఆలయంలో పూజలు చేశారు. అనంతరం భక్తులు మహాన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులు కమ్మమెట్టు వరుణ్ శర్మ, కమిటీ సభ్యులు అంకం సదానందం, బుర్ర సతీష్, జెట్టి మొగిలి, మాస్ రమేష్, రాకేష్, దేవేందర్, నాగరాజ్, కరుణాకర్, రాజు, శివ, సందీప్, రాహుల్ పరిపూర్ణచారి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు



ఏటూరునాగారం: హోమం నిర్వహిస్తున్న అర్చకుడు రాధాకృష్ణ



ఏటూరునాగారం: అన్నదానానికి హాజరైన భక్తులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో మూలనక్షత్రం సందర్భంగా శ్రీ దేవిశరన్నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం అమ్మవారిని సరస్వతి దేవిగా అలంకరించారు. భక్తులకు అమ్మవారు దర్శనమివ్వగా అర్చకుడు యల్లప్రగడ సూర్యనారాయణశర్మ పూజలు నిర్వహించారు. అనంతరం డీలర్ సుమ చిన్నారులకు ఆలయ చైర్మన్ రమేష్ చేతుల మీదుగా పలకలు, పెన్నులు, నోటు బుక్కులను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద..

మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద స్టార్‌యూత్ ఆధ్వర్యంలో అమ్మవారిని సరస్వతి దేవిగా అలంకరించారు. హోమాలను అర్చకులు యల్లప్రగడ రాధాకృష్ణశర్మ జరిపించారు. అనంతరం మహాన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. పలువురు చిన్నారులకు పలకలు, పెన్నులు, నోటు బుక్కులను పంపిణీ చేశారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీనుబాబు

మహాముత్తారం: మండలంలోని నిమ్మగూడెం గ్రామానికి చెందిన పలువురు యువకులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి శ్రీపాద ట్రస్టు చైర్మన్ శ్రీనుబాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దన్‌సింగ్, కండెల వినయ్, ఉపసర్పంచ్ జనగాం అజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా



మాట్లాడుతున్న బాపురెడ్డి

కాటారం: బీఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఉపాధ్యక్షుడు చీర్ల బాపురెడ్డి పదవికి, పార్టీ సభ్యత్వానికి శుక్రవారం రాజీనామా చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంత కాలంగా పార్టీలో పని చేస్తూ కొత్తపల్లి సర్పంచ్‌గా పోటీ చేసి ఆర్థికంగా నష్టపోయినట్లు తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడంతో పాటు గత జెడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపునకు కష్టపడినట్లు పేర్కొన్నారు. పార్టీలో సరైన గౌరవం ఇవ్వకపోవడంతో పాటు ఆర్థికంగా నష్టపోయిన తనను ఏనాడు పట్టించుకోకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఏ పార్టీలో చేరేది అనేది త్వరలో ప్రకటిస్తానని బాపురెడ్డి వివరించారు.

సన్మానం



సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

భూపాలపల్లిరూరల్: భూపాలపల్లి పట్టణంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం 1000 క్వార్టర్స్, కేటీకే 8 ఇంక్లైన్, సుభాష్ కాలనీ, కేటీకే1ఇంక్లైన్‌లలో ఆయా నిర్వాహక కమిటీలు నిర్వహించిన ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ నిర్వాహకులు సత్యానారాయణరావు దంపతులను సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు



ఏర్పాట్లు చేస్తున్న గ్రామస్తులు

వాజేడు: మండల పరిధిలో నాగారంలో ఆదివారం నిర్వహించే సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. శుక్రవారం లైటింగ్, మైక్ ఏర్పాటు చేయడంతో పాటు గద్దెలను అలంకరించారు. సద్దుల బతుకమ్మ అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు

ఏటూరునాగారం: మండల కేంద్రంలో దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ శివారు ప్రాంతంలో దసరా వేడుకల కోసం స్థలాన్ని చదును చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. రావణాసురవధ చేపట్టే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాకులు వెంకన్న, రఘు, ప్రభాకర్ తెలిపారు. ఈనెల 23న జరగబోయే ఉత్సవాలకు విద్యుత్‌దీపాలు, నీటి వసతి, భారీగేడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

కేంద్రం నిధులతోనే అభివృద్ధి పనులు



రేగొండ: మాట్లాడుతున్న చందుపట్ల కీర్తిరెడ్డి

మొగుళ్లపల్లి: కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నారని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మెట్టుపల్లి, మొట్లపల్లి, ఎల్లారెడ్డిపల్లె, ములకలపల్లి, మొగుళ్లపల్లి గ్రామాల్లో ముఖ్య కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు చెవ్వ శేషగిరి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల సమయంలో గెలవడానికి ఆసరా పింఛన్లను కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అంగట్లో బొమ్మలాగా వేలం వేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు చదువు రాంచంద్రారెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మోరె రవీందర్ రెడ్డి, నాయకులు పాపయ్య, గణపతి, నిశిధర్ రెడ్డి, రఘునాథరెడ్డి, అశోక్ రెడ్డి, సారయ్య,రాజేందర్, వేణుగోపాల్ రెడ్డి, శివ, విజేందర్ రావు, రత్నాకర్ రావు,సమ్మయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

సొమ్ము ఒకరిది, సోకు ఒకరిది

రేగొండ: కేంద్ర ప్రభుత్వానివి నిధులతో తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సొమ్ము ఒకరిది, సోకు ఒకరిది అన్నట్లు వ్యవహరిస్తుందని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. శుక్రవారం రేగొండ, గోరికొత్తపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో ర్యాలీ నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. విద్యా, వైద్య రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదేనని, తెలంగాణలో వైద్య కళాశాలలను ఏర్పాటు చేసేందుకు నిధులు కేటాయించిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆదరణను చూసి వణుకు



మాట్లాడుతున్న తిరుపతి

చిట్యాల: కాంగ్రెస్‌కు వస్తున్న ఆదరణను చూసి బీఆర్ఎస్ నాయకులకు వణుకు పుడుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీలు భూపాలపల్లికి వచ్చిన నేపథ్యంలో అక్కడికి వచ్చిన ప్రజలను చూసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు భయం పుట్టిందని అన్నారు. గండ్ర సత్యనారాయణరావు గెలుస్తాడనే నమ్మకంతో బీఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని, అలాంటి మాటలు మాట్లాడడం సరైంది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, ఎంపీటీసీ దబ్బెట అనిల్, జిల్లా , మండల నాయకులు మూల శంకర్‌గౌడ్, చిలుకల రాయకోంరు, బొట్ల రవి, నేరేళ్ల సమ్మయ్య, రాజమౌళి, పర్లపెల్లి కుమార్, రామకృష్ణ, రమేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రేగొండ(కొత్తపల్లిగోరి): రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమణరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మటిక సంతోష్ అన్నారు. శుక్రవారం మండలంలోని రాజక్కపల్లి, విజ్జయ్యపల్లి, బాలయ్యపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సంక్షేమం, అభివృద్ధితో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో దేశంలో ముందు వరుసలో నిలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జయముత్యం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్, సర్పంచ్‌లు ఐలయ్య, భాగ్యలక్ష్మీ, ఎంపీటీసీ రమేష్, నాయకులు అశోక్, సాంబయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

కోటంచలో మొక్కులు..

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి మళ్లీ అధిక మెజారిటీతో గెలవాలని గోరికొత్తపల్లి మండల గండ్ర యువసేన నాయకులు శుక్రవారం కోటంచ శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుమన్, నాయకులు సుదర్శన్, నవీన్,అరుణ్, వినయ్, హరీష్ పాల్గొన్నారు.

బీజేపీ జెండా ఎగరడమే లక్ష్యం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న సునీల్‌రెడ్డి

కాటారం: మంథని నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని పార్టీ రాష్ట్ర నాయకుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. కాటారం మండలం దామెరకుంటకు చెందిన పలు పార్టీల కార్యకర్తలు గురువారం రాత్రి బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి సునీల్‌రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సునీల్‌రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి రహిత పాలనకు కేరాఫ్ అడ్రస్‌లైన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు రానున్న ఎన్నికల్లో తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, ఎంపీటీసీ ఉడుముల విజయారెడ్డి, ఉపాధ్యక్షుడు తోడె శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంట అంకయ్య, మహిళా మోర్చ మండల అధ్యక్షురాలు నడిగోట శ్రీవాణి, బాసాని రామస్వామి, బొంతల రవి, పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

మల్హర్: మండలంలోని అడ్వాపల్లి గ్రామానికి చెందిన అక్కిరాం నాయక్, నాయకపోడు కుల సంఘం కుల పెద్ద బందెల దేవేందర్ ఆధ్వర్యంలో 50 మంది పైగా శుక్రవారం బీజేపీలో చేరారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంథని నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్‌రావు, మండల అధ్యక్షుడు ముడుతనపల్లి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రాగం సతీష్, సుగుణాకర్‌రావు ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై

మహాముత్తారం: క్రీడలతో స్నేహభావం పెరగడంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందని ఎస్సై సుధాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మహాముత్తారం యూత్ ఆధ్వర్యంలో లింగమల్ల మహేష్ స్మారక జిల్లా, మంథని డివిజన్ స్థాయి మెగా క్రికెట్ క్రీడలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై హాజరై మాట్లాడారు. స్నేహితుడి పేర స్మారక క్రీడలు నిర్వహించడం చాలా సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్ కుటుంబసభ్యులు, మాజీ జెడ్పీటీసీ మండల రాజిరెడ్డి, మార్క రాము, ఉపసర్పంచ్ మధూకర్, యువకులు చంటి, రాజాకర్, రాజు, మల్లేష్, దేవేందర్, కాంత్రి, వెంకి, అంజీ, సన్నీ, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.